Digital, tmedia.net.in

టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 135
సంచిక : 249
పేజీలు : 3
ఆదివారం, మే 24, 2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

మహిళ పాముకాటుతో మృతి

మహబూబాబాద్ జిల్లాలో విషాదం

టీ మీడియా మే 23 , మహబూబాబాద్ :కొత్తగూడ మండలం కర్నెగండి గ్రామానికి చెందిన మద్దెల పల్లవి (35) అనే మహిళ పాముకాటుకు గురై చికిత్స పొందుతూ కన్నుమూశారు.?ఘటన వివరాల్లోకి వెళ్తే..కర్నెగండి గ్రామానికి చెందిన మద్దెల పల్లవి గురువారం రోజున కూలీ పనుల్లో భాగంగా అడవికి తునికాకు సేకరణ కోసం వెళ్లారు. ఆ సమయంలో ఆకులను సేకరిస్తుండగా పొదల్లో ఉన్న ప్రమాదకరమైన పాము ఆమెను కాటు వేసింది. గమనించిన తోటి కూలీలు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, ఆమెను అత్యవసర చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

?అక్కడ వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ.. పాము విషం శరీరం అంతా పాకడంతో పరిస్థితి విషమించి పల్లవి ఆసుపత్రిలోనే కన్నుమూశారు. మృతురాలికి భర్త సారయ్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. అప్పటివరకు కళ్లముందే తిరిగిన తల్లి శవమై

మిగతా 3లో

మొక్కజొన్న కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

టీ.మీడియా,మే23, ఆళ్లపల్లి :మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న మొక్కజొన్న కొనుగోలు, నిల్వ, లోడింగ్ మరియు రవాణా ప్రక్రియలను పరిశీలించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో ప్రస్తుతం 117 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న నిల్వ ఉన్నదని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మొక్కజొన్న నిల్వలు ఎక్కువకాలం కొనుగోలు కేంద్రంలో ఉండకుండా వెంటనే గోదాములకు తరలించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులు తీసుకొస్తున్న మొక్కజొన్నను సకాలంలో కొనుగోలు చేసి వేగవంతంగా లోడింగ్ పూర్తి చేయాలని సూచించారుముఖ్యంగా రవాణా వాహనాలు, హమాలీల లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. లారీల కొరత లేదా హమాలీల సమస్యల కారణంగా తరలింపు ప్రక్రియలో జాప్యం జరగకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికారులకు సూచించారు. రవాణా శాఖ అధికారులను అడిగి లారీల అందుబాటు, లోడింగ్ పనుల పురోగతి, రోజువారీ తరలింపు సామర్థ్యం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. అవసరమైతే అదనపు వాహనాలు సమకూర్చి మొక్కజొన్న నిల్వలను వేగవంతంగా తరలించాలని ఆదేశించారు.అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని నిల్వ ఉన్న మొక్కజొన్న తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. రైతులకు తాగునీరు, నీడ, కూర్చునే సదుపాయాలు కల్పించాలని, కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి రైతులకు సంబంధించిన చెల్లింపులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం ఆళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో సిబ్బంది హాజరు శాతం, వైద్య సేవల నిర్వహణ, రోగులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు.తనిఖీల సందర్భంగా మెడికల్ అధికారి తరుణ్ అందుబాటులో లేకపోవడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. విధుల్లో ఎందుకు లేరని సిబ్బందిని ప్రశ్నించి వివరణ కోరారు. సంబంధిత శాఖ అధికారులను దీనిపై పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అనంతరం సిబ్బంది హాజరు పట్టికలు, రిజిస్టర్‌లను పరిశీలించి ప్రతి ఉద్యోగి విధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గైర్హాజరైన సిబ్బంది సెలవుల వివరాలు, డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్న వారి సమాచారం తదితర అంశాలపై సమగ్ర వివరాలు తెలుసుకున్నారు.అవుట్ పేషెంట్ విభాగం, పరీక్షల గది, మందుల నిల్వ గది, ఇన్ పేషెంట్ విభాగాలను పరిశీలించిన కలెక్టర్ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వడదెబ్బతో చికిత్స పొందుతున్న రోగులను ప్రత్యేకంగా పరామర్శించి వారికి అందుతున్న వైద్య సదుపాయాలు, మందులు, పర్యవేక్షణపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో వడదెబ్బ తగిలిన వారికి ఎప్పటికప్పుడు అందుబాటులో వైద్య సేవలు ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన మందులు, ఐవీ ఫ్లూయిడ్స్, పడకలు అందుబాటులో ఉంచి అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని సూచించారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు .ఈ పరిశీలనలో తహసీల్దార్ ఉషారాణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు భరోసా 'సీఎంఆర్ఎఫ్'

- ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- 150 మంది లకు రూ.44 లక్షల చెక్కులు పంపిణీ

టి మీడియా, మే 23,ఖమ్మం:కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులలో అత్యవసర వైద్య చికిత్సలు చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల తన క్యాంప్ కార్యాలయంలో ఉభయ జిల్లాలైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన 150 మంది లబ్ధిదారులకు తన సిఫారసుతో మంజూరైన రూ.44 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఆయన పంపిణీ చేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి లతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ, లబ్ధిదారుల దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించి సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క పేదవానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించి, అండగా నిలవడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులంతా ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆటో డ్రైవర్లు, కార్మికులకు అండగా ఉంటాం

అనంతరం వివిధ ఆటో అడ్డాలకు చెందిన వందమంది ఆటో డ్రైవర్లకు ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఖాకీ చొక్కాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో నిరంతరం శ్రమిస్తూ రవాణా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆటో కార్మికులందరికీ తమ ప్రభుత్వం, తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని అభయమిచ్చారు.

ఈ కార్యక్రమాల్లో..: నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దీపక్ చౌదరి, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, రంజిత్ నాయక్, సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు, మాజీ ఎంపీపీ గోసు మధు, డీసీసీ సెక్రెటరీ రాంపుడి రోశయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ గుమ్మా రోశయ్య, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు

మిగతా 3లో

సింగరేణి శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పాయం రామకృష్ణ

టీ మీడియా మే 23 ,కరకగూడెం : పట్టు వదలక ప్రయత్నిస్తే ప్రభుత్వ కొలువు సాధించడం పెద్ద కష్టతరమేమీ కాదని ఆదివాసీ బిడ్డ పాయం రామకృష్ణ నిరూపించాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన కరకగూడెం మండలం మారుమూల గ్రామం గొల్లగూడెంకు చెందిన రామకృష్ణ శానిటరీ ఇన్‌స్పెక్టర్ జాబ్ కొట్టాడు. శనివారం సింగరేణి సీఎంఓ ఆర్.కిరణ్ రాజ్‌కుమార్ చేతుల మీదుగా రామకృష్ణ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించాడు.కరకగూడెం మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన పాయం కన్నయ్య– లక్ష్మీ దంపతుల రెండో కుమారుడు పాయం రామకృష్ణ. చిన్నప్పటి నుండి ఎంతో

మిగతా 3లో

అధికారిక డీలర్ల వద్ద విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
బిల్లు తీసుకొని భద్రపరచుకోవాలి

టీ మీడియా మే 23 , ఖమ్మం:రాబోయే సాగు సీజన్‌లను దృష్టిలో ఉంచుకుని రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తక్కువ ధరలకు విత్తనాలు అందిస్తామని, అధిక దిగుబడి వస్తుందని ప్రచారం చేస్తూ రైతులను మోసం చేసే ప్రయత్నాలు చేసే అవకాశం ఉందని, రైతులు అలాంటి మోసపూరిత ప్రచారాలను నమ్మకుండా అధికారిక లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద నుంచే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. అనధికారిక వ్యక్తులు లేదా గుర్తింపు లేని వ్యాపారుల వద్ద నుండి ఎట్టి పరిస్థితుల్లోనూ విత్తనాలు కొనుగోలు చేయవద్దని కలెక్టర్ సూచించారు.ప్రతి కొనుగోలుకు తప్పనిసరిగా బిల్లు తీసుకొని భద్రపరచుకోవాలని, వ్యవసాయ శాఖ సూచించిన ధృవీకరించిన రకాల విత్తనాలనే వినియోగించాలని, తెలియని కొత్త రకాల విత్తనాలు కొనుగోలు చేస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. విత్తనాలను కొనుగోలు చేసే ముందు సంబంధిత వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు.నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులపై సమాచారం తెలిసినా లేదా ఎవరైనా అనుమానాస్పదంగా విక్రయించే ప్రయత్నం చేసినా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1077 కు సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లా కంట్రోల్ రూమ్ తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.జిల్లాలో నకిలీ విత్తనాల, ఎరువుల విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్

స్పష్టం చేశారు. రైతులు అప్రమత్తంగా వ్యవహరించి నాణ్యమైన విత్తనాలను మాత్రమే వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం వితరణ

టీ మీడియా,మే23,సింగరేణి(కారేపల్లి): కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండాలో ఇటివల మృతి చెందిన గుగులోత్ భూలి కుటుంబానికి సర్పంచ్ బానోత్ హీరాలాల్ శనివారం 50 కేజీల బియ్యం వితరణ చేశారు. భూలి కుటుంబాన్ని సందర్శించిన సర్పంచ్ మృతిరాలి కుటుంబ సభ్యులను ఓదార్చారు.కుటుంబాన్ని అన్నివేళ్లలా ఆదుకుంటానని భరోసాఇచ్చారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ గుగులోత్ భిక్కులాల్, వార్డ్ సభ్యులు తేజవత్ భూలి, గుగులోత్ మహేష్, గుగులోత్ నాగేశ్వరావు, పంచాయతీ సిబ్బంది గుగులోత్ రాందాస్, తదతరులు పాల్గొన్నారు.

చెట్టును ఢీకొన్న ఆటో

ముగ్గురికి తీవ్రగాయాలు

టీ మీడియా మే 23 , బూర్గంపహాడ్: వైద్య పరీక్షలు చేయించుకునేందుకు వెళ్తుండగా ఆటో అదుపుతప్పి చెట్టును ఢీకొనగా ముగ్గురికి తీవ్రగాయాలైన సంఘటన బూర్గంపహాడ్ మండల పరిధిలోని కోయగూడెం సమీపంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కరకగూడెంకు చెందిన ఆడెపు సతీష్ తన భార్య స్వప్న, కుమారుడు మనోహర్‌తో కలిసి అదే మండలం చిరుమళ్ల గ్రామానికి చెందిన వ్యక్తి ఆటోలో భద్రాచలం ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకునేందుకు వెళ్తున్నారు. ఆటో మండల పరిధిలోని కోయగూడెం సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పడంతో ఆటోను డ్రైవర్ రహదారికి పక్కనే ఉన్న చెట్టుకు ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న సతీష్, స్వప్న, మనోహర్‌కు తీవ్ర గాయాలయ్యాయి.దీంతో స్థానికులు హుటాహుటీన వారిని అంబులెన్స్‌లో భద్రాచలం తరలించగా సతీష్, స్వప్నలకు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స నిర్వహిస్తున్నారు. మనోహర్ పరిస్థితి విషమించడంతో అతడిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. ఇదిలా ఉండగా సతీశ్‌కు ఏడాది క్రితం తలకు శస్త్ర చికిత్స చేసి చిప్పను అమర్చారు. తలకు సంబంధించి వైద్య పరీక్షలు చేయించుకునేందుకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుని మరోసారి తలకు గాయాలయ్యాయి. అంతేకాకుండా తనతో పాటు ఆస్పత్రికి వస్తున్న తన భార్య, కుమారుడు ప్రమాదం భారిన పడడం శోచనీయం.

ద్విచక్రవాహనాన్ని ఢీకొని ఆటో డ్రైవర్ మృతి

టీ మీడియా మే 23 , కరకగూడెం : అతివేగం ఓ కుటుంబంలో విషాదం నింపింది. ఆగి ఉన్న ద్విచక్రవాహనాన్ని ఢీ కొనడంతో ఆటో డ్రైవర్ మృతి చెందాడు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం భట్టుపల్లి గ్రామ సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో వీరాపురం గ్రామానికి చెందిన పోలెబోయిన రాంబాబు(40) మరణించాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వీరాపురం గ్రామానికి చెందిన పోలెబోయిన రాంబాబు(40) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం స్వగ్రామం నుండి ఆటో నడుపుతూ అతడు కరకగూడెం వైపు వస్తుండగా భట్టుపల్లి గ్రామం వద్ద ఆగి ఉన్న ద్విచక్రవాహనాన్ని ప్రమాదవశాత్తు ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో రాంబాబుకు తీవ్రగాయాలయ్యాయి. అతడిని గమనించిన స్థానికులు వెంటనే మణుగూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స చేస్తుండగా రాంబాబు మరణించాడు. మృతుడు బావమరిది వజ్జా రామనాథం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పీవీ నాగేశ్వరరావు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

వడదెబ్బతో మత్స్యకారుడి మృతి

కరివారిగూడెంలో విషాదం

టీ మీడియా మే 23 ,జూలూరుపాడు, మే 23 : మండుతున్న ఎండల తీవ్రతకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలో ఒకరు బలయ్యారు. వడదెబ్బబారిన పడి ఓ మత్స్యకారుడు ప్రాణాలు కోల్పోయాడు. కరివారిగూడెం గ్రామానికి చెందిన ధరావత్ నరసింహారావు (45) గత మూడు రోజుల క్రితం తీవ్రమైన ఎండల కారణంగా వడదెబ్బకు గురయ్యాడు. జ్వరంతో పాటు వాంతులు, విరోచనాలు కావడంతో తీవ్ర అస్వస్థతకు లోనయ్యాడు. వైద్య చికిత్స అందించినా ఆరోగ్యం విషమించి మరణించాడు.ధరావత్ నరసింహారావు కొంతకాలంగా మత్స్యకారుడిగా జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ పోషణ నిమిత్తం ఆయన ప్రతిరోజు సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లేవాడు. అయితే.. మూడు రోజుల క్రితం తీవ్రమైన ఎండల కారణంగా నరసింహారావు వడదెబ్బకు గురయ్యాడు. జ్వరంతో పాటు వాంతులు, విరోచనాలు కావడంతో తీవ్ర అస్వస్థతకు లోనయ్యాడు. కుటుంబ సభ్యులు ఆయనను స్థానిక ఆర్ఎంపీ వైద్యుని వద్దకు తీసుకెళ్లి చికిత్స అందించారు.కానీ, శనివారం ఆరోగ్య పరిస్థితి ఒక్కసారిగా విషమించడంతో నరసింహారావు తుదిశ్వాస విడిచాడు.? మృతునికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఇంటికి పెద్ద దిక్కైన నరసింహారావు అకాల మరణంతో కుటుంబసభ్యులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. నరసింహారావు కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసే యత్నాలు

బొంతు రాంబాబు, నాయకులు

తాతా భాస్కరరావు

టీ మీడియా మే 23 ,తల్లాడ: తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసే యత్నాలు చేస్తుంది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, జిల్లా సినీయర్ నాయకులు తాతా భాస్కరరావు అన్నారు. కుర్ణవల్లి గ్రామం లో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. రైతు సంఘం సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు నల్లమోతు మోహన్ రావు అధ్యక్షతన జరిగిన రైతు సదస్సులో బొంతు రాంబాబు, తాతా భాస్కర్ రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జీవో 44 ద్వారా రైతు డిస్కం పేరుతో మూడోవ డిస్కం ఏర్పాటు చేసి వ్యవసాయ విద్యుత్, తోపాటు ఇతర సబ్సిడీ విద్యుత్ సరఫరా విభాగాలను మూడో విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో చేర్చి భవిష్యత్తులో వ్యవసాయ ఉచిత విద్యుత్ ప్రభుత్వం కు భారం అవుతుందని ప్రచారం చేసి ఉచిత వ్యవసాయ విద్యుత్ కు మంగళం పాడే అవకాశం ఉంటుంది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన విద్యుత్ సంస్కరణలు అమలు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది అని అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం కూడా వెంటనే మూడో విద్యుత్ పంపిణీ సంస్థ ఏర్పాటు కు అనుమతి వేగం గా ఇచ్చింది అని అన్నారు. వ్యవసాయ విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ మరియు ట్రాన్స్ ఫార్మర్లకు స్మార్ట్ మీటర్ల పెట్టడం మూడోవ డిస్కం ప్రధాన ఉద్దేశం అన్నారు. మొత్తం విద్యుత్ పంపిణీ వ్యవస్థ నుంచి ప్రభుత్వం ఉచిత విద్యుత్ పొందే వ్యవసాయ మోటార్లు, ఎత్తిపోతల పథకాలు, మీషన్ భగీరథ, ఉచిత విద్యుత్ పొందే అవకాశం ఉన్న ప్రతి సంస్థ, వ్యక్తులు భవిష్యత్తులో తీవ్రంగా నష్టపోతారు అని అన్నారు.విద్యుత్ సంస్కరణలు కి వ్యతిరేకంగా రైతులు ఉద్యమ బాట పట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎరువులు పెట్రోల్ డీజిల్ ధరలు వ్యవసాయ రంగ ఉత్పత్తుల పై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని అన్నారు.భూ సమస్యలు పరిష్కారం కోసం రైతులు ఉద్యమం లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య, ఐనాల రామలింగేశ్వరరావు,కట్టా దుర్గయ్య, ఐలూరి రాంరెడ్డి, పేరసాని వెంకటేశ్వరరావు, దొబ్బల సురేష్, కొటి రెడ్డి , కృష్ణారెడ్డి, హనుమంతరావు, డొకుపర్తి రాంమూర్తి, కొమ్మినేని బాబు,గుర్రుల గోపాల కృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి, అప్పిరెడ్డి, ఐలూరి పెద్ద కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ జిలుగులు సద్వినియోగం చేసుకోండి.

టీ మీడియా, మే 23 ,కూసుమంచి:సేంద్రియ ఎరువుగా ఉపయోగపడు జీలుగు విత్తనములను ప్రభుత్వం సబ్సిడీ ధరతో అందిస్తుందని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెక్కేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్. ధారా.జయశ్రీ కోరారు కూసుమంచి మండలం జక్కేపల్లి లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో శనివారం ఆమె రైతులకి జీలుగులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకి అవసరమైన నాణ్యమైన జీలుగులు అందుబాటులో ఉంచామని, హెక్టార్ ఒక్కంటికి 30 కిలోల జీలుగులు, రూ. 2552.50 లా సబ్సిడీ ధరతో పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. జీలుగులో కొరత లేకుండా, 12 టన్నుల జీలుగులని అందుబాటులో ఉంచినట్లు, రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సేంద్రీయ ఎరువుతో పంట సాగు అభివృద్ధి సాధించాలని జక్కేపల్లి సొసైటీచైర్మన్. దారా. జయశ్రీ కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ రామిని వీరభద్రారెడ్డి, ఏ ఈ ఓ. నవీన్ కుమార్, సి ఈ ఓ. అడపాల రంగారావు, జి పి ఓ. నవాబు, సొసైటీ డైరెక్టర్లు లలిత శ్రీను చిన్న రాములు వెంకటరెడ్డి, రైతులు కళ్లెం. అంజిరెడ్డి, సతీష్ నాగిరెడ్డి రఘురామిరెడ్డి భాను తేజ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎంపీ రఘురాం రెడ్డి

టీ మీడియా,మే23,కారేపల్లి:ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయంలో కారేపల్లి మండలానికి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మం ఎంపీ రఘురామ్ రెడ్డి పంపిణీ చేశారు. మండలానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ సహాయం మంజూరు కాగా, అందులో భాగంగా కారేపల్లి గ్రామానికి చెందిన మేకల పద్మ,జగ్గాని మంజుల,తురక రమణ, హక్కుల లక్ష్మీ లకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.అవసరమైన వారికి ప్రభుత్వ సహాయాన్ని అందించే దిశగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పువ్వళ్ళ దుర్గా ప్రసాద్,నూతి సత్యనారాయణ,ఇమ్మడి తిరుపతి రావు,మల్లెల నాగేశ్వరావు,గూగులోతు సంతోష్,తోగర శ్రీను,తురక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బకు తీసుకోవాలసిన జాగ్రత్తలు

డాక్టర్ దడిగల శరత్

టీ మిడియా ,మే 23, కురవి: వడదెబ్బ నివారణకు ఎప్పటికప్పుడు పుష్కలంగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు తీసుకోవాలి. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు తప్పకుండా గొడుగు, టోపీ ధరించి, లేత రంగు కాటన్ దుస్తులను ధరించడం ద్వారా వడదెబ్బ నుంచి సురక్షితంగా ఉండవచ్చు. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు:ద్రవ పదార్థాలు: రోజంతా తగినంత నీరు, మజ్జిగ, నిమ్మరసం, గ్లూకోజ్ వాటర్, మరియు కొబ్బరి నీళ్లు ఎక్కువగా తీసుకోవాలి.దుస్తులు: శరీరానికి గాలి ఆడేలా వదులుగా ఉండే కాటన్ (నూలు) దుస్తులు ధరించాలి.ఎండలో తిరగకపోవడం: ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతేతప్ప బయటకు వెళ్లకూడదు.తల, ముఖం కప్పుకోవడం: బయటకు వెళ్ళేటప్పుడు తల, ముఖంపై రుమాలు లేదా టోపి ఉండేలా చూసుకోవాలి. కళ్లజోడు, సన్‌స్క్రీన్ లోషన్ వాడటం మంచిది.ఆహారం: తేలికపాటి ఆహారం తీసుకోవాలి. కారం, మసాలాలు, ఆల్కహాల్, మరియు కెఫిన్ ఉన్న పానీయాలకు దూరంగా ఉండాలి.

దీపికల పై ప్రభుత్వం చిన్న చూపు

టీ మీడియా, మే 23, కూసుమంచి:మహిళా సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తున్న గ్రామ దీపికల పట్ల ప్రభుత్వం చిన్నచూపుతో వ్యవహరిస్తుందని ఐ కె పి సెర్ప్ గ్రామ దీపికలు వి వో ఏ కూసుమంచి మండల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షురాలు వి. జయమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సమస్యల పరిష్కారం కి డిమాండ్ చేస్తూ, స్థానిక ఎం పీ డీ వో కార్యాలయం ముందు చేపట్టిన గ్రామ దీపికల నిరవధిక సమ్మె రెండవ రోజు శనివారం కొనసాగింది. ప్రస్తుత వేతనముతో కుటుంబ జీవనం భారమైందని, పెరిగిన ధరలకి అనుగుణంగా తమ వేతనాన్ని రూ.26000 ల పెంచాలని జయమ్మ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కూసుమంచి మండల కమిటీ ఉపాధ్యక్షురాలు డి. రజిని మాట్లాడుతూ నిరంతరం పనిచేస్తున్న తమని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ ఆర్ పాలసీని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కమిటీ ప్రధాన కార్యదర్శి , లూనావత్. మంగతాయి మాట్లాడుతూ తమ సేవలకి గుర్తింపుగా అర్హులైన గ్రామదీపికలకి సి సి పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. మండల సహాయ కార్యదర్శి ఎస్కె నసీమా మాట్లాడుతూ మహిళ సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం నిరంతర సేవలు అందిస్తున్న గ్రామ దీపికలు అందరికీ ట్యాబ్ లు అందించాలని కోరారు. మండల కమిటీ కోశాధికారి గోపే. ప్రమీల మాట్లాడుతూ వి.వో. ఏ. లు అందరికీ రూ. 20 లక్షల వరకు సాధారణ ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. తక్షణమే 58 జి ఓ ను సవరించాలని డిమాండ్ చేస్తూ, తమ సమస్యలు పరిష్కారం జరిగేంతవరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని కూసుమంచి మండల వి.వో .ఏ కమిటీ హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో గ్రామ దీపికలు కే .నాగమణి ,బొమ్మగాని .స్వరూప, కత్తి. నాగమణి, కన్నెబోయిన, రేణుక, మండవ.నాగమణి, కొత్త .జ్యోతి, బొంత. కల్పన,తదితర గ్రామ దీపికలు పాల్గొన్నారు.

జనభాగీదారీ అభియాన్ కార్యక్రమం

టీ.మీడియా,మే23,చింతూరు:చింతూరు మండలం చదలవాడ పంచాయితీ పరిధిలోని ఏరువాడ గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు "జనభాగీదారీ అభియాన్ -- సబ్సె దూర్ సబ్సె హావలే" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పంచాయితీ కార్యదర్శి సౌజన్య తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేయడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక మెడికల్ క్యాంప్ నిర్వహించి గ్రామస్తుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. అవసరమైన వారికి వైద్య సలహాలు అందించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రాధా, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే తులసిపాక జనసైన్యం నాయకులు రవి, రాజా గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వడగాలుల నేపథ్యంలో కంట్రోల్ రూమ్

టీ.మీడియా,మే23.,చింతూరు:తీవ్ర వడగాల్పులు వీస్తున్న సందర్భంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి అత్యవసర సేవలను వినియోగించుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నోఖ్వాల్ పేర్కొన్నారు.పోలవరం జిల్లాలో రాబోయే నాలుగు రోజులపాటు తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉండటంతో పాటు 44ళీజ కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే సూచనలు ఉన్న నేపథ్యంలో, ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు ఐటీడీఏ చింతూరు ఆధ్వర్యంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ప్రాజెక్ట్ అధికారి శుభం నోఖ్వాల్ తెలిపారు.వడగాలుల ప్రభావం అధికంగా ఉండే అవకాశమున్నందున ప్రజలు మధ్యాహ్న సమయంలో అత్యవసరం లేకుండా బయటకు వెళ్లకుండా ఉండాలని, తగినంత నీరు, ద్రవ పదార్థాలు తరచుగా తీసుకోవాలని సూచించారు. వడగాలుల కారణంగా ఆరోగ్య సమస్యలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు వెంటనే క్రింది కంట్రోల్ రూమ్ హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

కంట్రోల్ రూమ్ హెల్ప్‌లైన్ నంబర్లు:
9490026397?? 8121729228ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని, అవసరమైన అత్యవసర సేవలను అందుబాటులో ఉంచినట్లు ప్రాజెక్ట్ అధికారి తెలిపారు.

మదన్ లాల్ అడుగుజాడల్లో నా పయనం

ప్రజాసేవకే ప్రత్యక్షంగా రాజకీయాలకు

టీ మీడియా,మే23,సింగరేణి(కారేపల్లి):నాన్న మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ అడుగుజాడల్లో పయనిస్తానని, ప్రజాసేవకు ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలనుకుంటున్నట్లు మాజీ దివగంత ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ తనయ బానోత్ మనీషాలక్ష్మి అన్నారు.బీ ఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సందర్భంగా శనివారం కారేపల్లిలో జరిగిన బీ ఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మనీషా మాట్లాడారు.ప్రజాశ్రేయస్సు పరితపించే మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ భౌతికంగా లేక పోవటం తీరని లోటైనా కార్యకర్తలు ఆయన సూచించిన సేవా మార్గంలో నడుస్తూ ఆయన ఆశయాలు నెరవేరుద్దామన్నారు. వైరా నియోజకవర్గంలో త్వరలో అన్ని గ్రామాల్లో పర్యటించి ప్రజల బాగోగులను తెలుసుకుంటానని, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు. తండ్రి సంపాదించిన మంచి పేరును నిలబెడుతూ, ప్రజాసేవలో వైరా నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామి ఇచ్చారు. టిఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదుకు ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా పని చేయాలని, రాష్ట్రంలో టిఆర్ఎస్ పునర్‌వైభవం తీసుకవద్దామన్నారు.అంతకు ముందు కారేపల్లిలోని పెద్దమ్మతల్లి ఆలయం పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, బీ ఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, మైనార్టీ జిల్లా నాయకులు షేక్ గౌసుద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో అవగాహన పెంపు లక్ష్యం

-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

టీ.మీడియా,మే23, ఖమ్మం:పర్యాటక రంగ అభివృద్ధికి యువత భాగస్వామ్యం ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న పర్యాటక వారోత్సవాల సందర్భంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టూరిజం కిట్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొన్ని టూరిజం కిట్‌ను విడుదల చేసి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి ఖమ్మం జిల్లాలో సహజసిద్ధమైన పర్యాటక ప్రాంతాలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి పర్యాటక వారోత్సవాలు దోహద పడతాయని అన్నారు. యువతలో పర్యాటక రంగంపై ఆసక్తి పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, పర్యాటక రంగం ద్వారా ఉపాధి అవకాశాలు కూడా విస్తరిస్తాయని పేర్కొన్నారు.జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో అవగాహన పెంపుతో పాటు పర్యాటక రంగ అభివృద్ధే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ టి. సునీల్ రెడ్డి, తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏఈ నరేష్ నాయక్, ఖమ్మం టూరిజం సిబ్బంది జె. చంద్రశేఖర్ ఆజాద్, యువత, తదితరులు పాల్గొన్నారు.జనభాగీదారీ అభియాన్ కార్యక్రమం

టీ.మీడియా,మే23,చింతూరు:చింతూరు మండలం చదలవాడ పంచాయితీ పరిధిలోని ఏరువాడ గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు "జనభాగీదారీ అభియాన్ -- సబ్సె దూర్ సబ్సె హావలే" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పంచాయితీ కార్యదర్శి సౌజన్య తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేయడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక మెడికల్ క్యాంప్ నిర్వహించి గ్రామస్తుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. అవసరమైన వారికి వైద్య సలహాలు అందించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రాధా, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే తులసిపాక జనసైన్యం నాయకులు రవి, రాజా గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వాహనదారులకు కుచ్చుటోపీ!!

-లీటర్‌కు లీటర్ రావడం లేదంటూ ఆగ్రహం

టీమిడియా , మే 23 , తిరుమలాయపాలెం:ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామంలోని "ఇండియన్ ఆయిల్ - సాయిరాం కిసాన్ సేవా కేంద్ర" పెట్రోల్ బంకులో వాహనదారులను నిలువునా మోసం చేస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది. డబ్బులు పూర్తిగా తీసుకుని పెట్రోల్ తక్కువగా పోస్తున్నారని బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "100 రూపాయలకు పెట్రోల్ కొడితే 70 రూపాయలదే వస్తుంది. లీటర్ కొడితే 800 కూడా రావడం లేదు. మూడు లీటర్ల పెట్రోల్ కొట్టిస్తే అర లీటరు తక్కువ వస్తుంది. మీటర్‌లో స్పీడ్‌గా నంబర్లు తిరుగుతున్నాయి కానీ ట్యాంక్‌లో పడటం లేదు" అని వాహనదారులు వాపోతున్నారు. బంకు సిబ్బందిని ప్రశ్నిస్తే దురుసుగా ప్రవర్తిస్తున్నారని, "నచ్చితే కొట్టించుకో, లేదంటే వెళ్ళిపో" అని బెదిరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రోజూ వందలాది వాహనాలు వచ్చే ఈ సాయిరాం కిసాన్ సేవా కేంద్రంలో ఇలా తక్కువ పెట్రోల్ పోసి లక్షల రూపాయలు దోచుకుంటున్నారని స్థానికులు మండిపడుతున్నారు. కల్తీ పెట్రోల్, తూకంలో మోసం వల్ల బైక్‌లు, ఆటోలు తరచూ రిపేర్‌కు వస్తున్నాయని మెకానిక్‌లు కూడా చెబుతున్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బుతో పెట్రోల్ కొట్టిస్తే, ఇలా మోసం చేయడం దారుణమని, తూనికలు, కొలతల శాఖ అధికారులు వెంటనే బీరోలు గ్రామంలోని "సాయిరాం కిసాన్ సేవా కేంద్ర" ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకుపై ఆకస్మిక తనిఖీలు చేసి, మోసాలకు పాల్పడుతున్న యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. లీటర్‌కు లీటర్ రావాలి, మోసపోయిన సొమ్ము తిరిగి ఇప్పించాలి అని నినదిస్తున్నారు.

పేదల ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్

గేట్ కారేపల్లి లో మహిళలకు చీరల పంపిణి

టీ మీడియా,మే23,సింగరేణి(కారేపల్లి):

రాష్ట్రం లో ఉన్నది పేదల ప్రభుత్వమని పేదల ప్రతి అవసరాన్ని కాంగ్రెస్ సర్కార్ తీర్చే పనిలో ఉందని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ అన్నారు.శనివారం రాత్రి కారేపల్లి మండలం గేట్ కారేపల్లి లో గుడిపూడి తిరుమలరావు ఆధ్వర్యంలో వెయ్యి మంది మహిళ లకు చీరల పంపిణి చేపట్టారు.గుడిపూడి వెంకటరావమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన కారేపల్లి, కామేపల్లి మండలాల స్థాయి క్రికెట్ పోటీలలో విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల సాధికారిత దిశగా సంక్షేమ పథకాల ను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో మహిళలు వివక్షతకు గురైనారన్నారు.మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్ సౌకర్యం, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లను మహిళలకు ఇస్తుందన్నారు.ఉచిత రేషన్ బియ్యాన్ని తినకుండా అమ్మకానికి పెట్టారని, నేడు సన్నబియ్యం పంపిణితో ప్రతిరేషన్ కార్డుదారులు సన్నబియ్యం తింటున్నారని అన్నారు. కేసీఆర్ తెలంగాణ ప్రజలపై రూ.8 లక్షల కోట్లు అప్పుపెట్టిపోయాడని వాటిని సర్దుబాటు చేస్తూ సంక్షేమం,అభివృద్ధికి ఆటంకం లేకుండా రేవంత్ రెడ్డి చేస్తున్నారు. ఈకార్యక్రమంలో కారేపల్లి సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు భూక్య రంజిత్ కుమార్, ఎల్లయ్య, డీసీసీ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, నాయకులు అడ్డగోడ ఐలయ్య, నర్సింగ్ శ్రీనివాసరావు, పెద్దబోయిన ఉమాశంకర్, సామినేని తిరుపతయ్య, గుడిపూడి నర్సయ్య, జక్కుల కుమార్, పావని, వడ్డె అనంతరామయ్య, కడియాల సుధాకర్, సర్పంచ్ లు మేదరి వీరప్రతాప్, అంగోత్ మత్రు, పాల్గొన్నారు.

25న పోగుల శ్రీనివాస్ స్థూప ఆవిష్కరణ

టీ మీడియా, మే23 ,కురవి:సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా పని చేసిన పోగుల శ్రీనివాస్ స్తూపావిష్కరణ కార్యక్రమం ఈనెల 25న రాజోలు గ్రామంలో జరుగుతుందని పార్టీ గ్రామ కార్యదర్శి బస్స కొమరయ్య తెలియజేశారు . విద్యార్థి దశ నుండి సిపిఐ లో మూడు దశాబ్దాలుగా పనిచేసి, జిల్లా కార్యవర్గ సభ్యులుగా గీతా పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తూ గత సంవత్సరం అస్వస్థతతో మరణించగా ప్రథమ వర్ధంతి సందర్భంగా రాజోలు గ్రామంలో స్థూప ఆవిష్కరణ సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి, పతాకావిష్కరణ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి చేస్తారు కాబట్టి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మహిళ పాముకాటుతో మృతి

తిరిగిరావడంతో ఇద్దరు కుమారులు, భర్త సారయ్య కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తల్లి మరణంతో ఆ పిల్లలు అనాథలుగా మిగిలిపోయారు. పల్లవి మరణంతో కర్నెగండి గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పేదలకు భరోసా 'సీఎంఆర్ఎఫ్'

ఎస్డి. గౌస్, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, చల్లా రామకృష్ణా రెడ్డి, కేకేసీ జిల్లా అధ్యక్షులు విప్లవ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు బాణాల లక్ష్మణ్, మల్లెల నాగేశ్వరరావు, కాటేపల్లి కిరణ్, ఉమర్, ఎండి. గౌస్, మాజీద్, చెరుకుమల్లి రవి, దిరిశెల శ్రీనివాసరావు, ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, ఏలూరి శ్రీనివాసరావు, ఉభయ జిల్లాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సింగరేణి శానిటరీ

కష్టపడి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ 2004లో భద్రాచలం కొత్తూరు నారాయణపురం ఆశ్రమ పాఠశాలలో పదో పరీక్ష ఫలితాల్లో 513 మార్కులు సాధించి డివిజన్ ఫస్ట్ ర్యాంకు సాధించాడు. ఆ తర్వాత ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ (కెమిస్ట్రీ) పూర్తి చేశాడు. కొంతకాలం గురుకులంలో ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహించాడు. కరోనా ప్రభావంతో గ్రామానికి వచ్చి కొంతకాలం గ్రామీణ వైద్యుడిగా ప్రజలకు సేవలందిస్తూ కుటుంబానికి అండగా నిలబడ్డాడు.ఆ తర్వాత 2017లో సింగరేణి విడుదల చేసిన నోటిఫికేషన్‌కు సన్నద్ధమయ్యి పరీక్ష రాశాడు. అయితే సింగరేణిలో భూమిని కోల్పోయిన కుటుంబాలు కోర్టులో కేసు వేయడంతో ఆ ఫలితాలు నిలిచిపోయాయి. సరిగ్గా 5 ఏండ్ల తర్వాత వివాదాలు ముగియడంతో 2022లో సింగరేణి ఫలితాలు విడుదల చేసింది. ఈ ఫలితాల్లో రామకృష్ణ సింగరేణి సంస్థలో అండర్ గ్రౌండ్ ట్రామారు గా ఉద్యోగం సాధించాడు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ సింగరేణిలో ట్రామర్ విధులు నిర్వహిస్తూనే 2024 శానిటరీ ఇన్‌స్పెక్టర్ నోటిఫికేషన్ రాగా ఉద్యోగం చేస్తూనే మరోవైపు పరీక్షకు సన్నద్ధమయ్యాడు. ఈ క్రమంలో 2025 నవంబర్ లో నిర్వహించిన పరీక్షలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ కొలువు సాధించి అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు.